KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

| | | |
|---|---|---|
| విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి |
| శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం |

గురువారం 4 జూన్ 2026 పేజీలు 16



# గుమ్ముడు పాడు లో తీరని దాహం

- మంచినీటి కోసం ఆదివాసీల అగచాట్లు
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు సోమేల స్వామి

**అనంతగిరి,జూన్ 3(మనసులో మాట):** అల్లూరి జిల్లా అనంతగిరి గుముడుపాడు లో నేటికీ కనీస తాగునీటి వసతి నోచుకోక గ్రామ గిరిజనులు త్రాగునీరు లేక అల్లాడిపోతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి లో కొన్ని గ్రామపంచాయతీలు వాలసి లో గొర్రెగుమ్మి పెదబిడ్డ పంచాయతీ పరిధిలో గుముడుపాడు గుమ్మాపంచాయితీలోకరివేసి గ్రామంలో దశాబ్దాలుగా తాగునీటి సమస్య తాండవిస్తోంది. ఈ ఆదివాసీ గ్రామానికి నేటికీ సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడంపై పలు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామాన్ని సందర్శించిన ఆదివాసీ పరిరక్షణ సమితి.**

గుముడుపాడు గ్రామస్తులు పడుతున్న తాగునీటి కష్టాల గురించి తెలుసుకున్న ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షుడు సోమేల స్వామి బుధవారం పలు గ్రామాలకుగ సందర్శించారు.

**అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలి - గ్రామస్తుల డిమాండ్:**

ఈ సందర్భంగా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఏళ్లు గడుస్తున్నా ఏ ఒక్క అధికారి గానీ, రాజకీయ నాయకుడు గానీ తమ గ్రామల వైపు కన్నెత్తి చూడలేదని వాపోయారు. మైళ్ల దూరం నడిచి వెళ్లి ఊట బావులు, చెలమల నుంచి తెచ్చుకునే కలుషిత నీటినే తాగాల్సి వస్తోందని, దీనివల్ల రోగాల బారిన పడుతున్నామని కన్నీరు మున్నీరయ్యారుఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ బాధలను ఆలకించాలని పలు గ్రామాలకు, శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, సోమేల స్వామి తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు



## కూటమి రెండేళ్ల పాలన పూర్తిగా విఫలం..

- డీఎస్సీ అవకతవకలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం..
- ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, మనసులోమాట, జూన్ 3:** రాష్ట్రంలో మోసం, మాయ, దగాతో కూడిన ఒక దరిద్ర ప్రభుత్వం నడుస్తోందని, ఈ పాలన నుండి విముక్తి ప్రసాదించాలని ప్రజలంతా దేవుడిని ప్రార్థించే పరిస్థితి వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. లాసన్స్ బే కాలనీలో గల బొత్స క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డీఎస్సీ ప్రక్రియపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, ఇది పారదర్శకంగా జరిగిందని గుండెల మీద చేయి వేసుకుని ప్రకటించగలరా అని బొత్స సవాల్ విసిరారు.

..మిగతా 15లో



## ఉపమాక వెంకన్న ఆలయంలో భారీ చోరీ

- సమీప తోటలో బంగారు వెండి కానుకలు లభ్యం నగదు అపహరణ
- మాస్కులు ధరించి చోరీకి పాల్పడిన దుండగులు
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం పోలీసులు గాలింపు

2

## ఏవియేషన్ లో మహిళలకు విశేష ఉపాధి అవకాశాలు. : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



- ఉమెన్ ఇన్ ఏవియేషన్ కార్యక్రమంలో ఉపాధి పొందిన యువతులతో భేటి అయిన కేంద్ర మంత్రి
- బ్రాండ్ అంబాసిడర్లు ఉండాలని ఆ యువతులను కోరిన రామ్మోహన్ నాయుడు.

**శ్రీకాకుళం, జూన్ 3 (మనసులో మాట) :** విమానయాన రంగంలో కూడా మహిళలకు విశేషమైన ఉపాధి అవకశాలు ఉన్నాయని, సరైన రీతిలో శిక్షణ తీసుకుంటే మంచి వేతనాలతో ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయని పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని అయన స్వగృహంలో ఉమెన్ ఇన్ ఏవియేషన్ కార్యక్రమంలో శిక్షణ తీసుకుని ఉపాధిని పొందిన అయిదుగురు యువతులు

..మిగతా 2లో

మనసులో మాట
KANCHARLA

# ఉపమాక వెంకన్న ఆలయంలో భారీ చోరీ






**నక్కపల్లి, జూన్ 3 (మనసులో మాట) :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భారీ చోరీ జరిగింది. పోలీసుల దర్యాప్తులో సమీప తోటలోని భక్తులు వేసిన బంగారు వెండి ఆభరణాలు లభ్యం కాగా దుండగులు నగదును అపహరించుకుపోయిట్లు గుర్తించారు. చోరీ విషయం తెలుసుకున్న స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇందుకు సంబంధించి పోలీసులు ఆలయ సిబ్బంది, స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ముఖానికి మాస్కుల తో ఆలయంలోకి ప్రవేశించి హుండీలను పగలగొట్టి అందులో భక్తులు వేసిన నగదు, బంగారు, వెండి కానుకలను అపహరించుకుపోయారు. బుధవారం ఉదయాన్నే స్వామివారికి నిత్య పూజలు నిర్వహించేందుకు ఆలయానికి వచ్చిన అర్చకులు హుండీలు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఆలయ ఇనస్పెక్టర్ పిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. దుండగులు ఆలయంలోని కి ఎలా ప్రవేశించారు ఎటువైపు బయటికి వెళ్లారు అనే విషయాలను సీసీటీవీ ఫుటేజ్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ కూడా రంగంలోకి దిగి దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా స్వామివారి ఆలయానికి ఆనుకుని ఉన్న పుష్పక వనంలో హుండీలలో దొంగిలించబడ్డ బంగారు, వెండి కానుకలు లభ్యమయ్యాయి కానీ నగదు మాత్రం దొరకలేదు.

# ఏవియేషన్ లో మహిళలకు విశేష ఉపాధి అవకాశాలు

## : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**(మొదటి పేజీ తరువాయి)**

తమ నియామక పత్రాలను రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన రామ్మోహన్ నాయుడు.. పౌర విమానయాన రంగంలో మహిళలకు ఉపాధి అవకశాలు మెండుగా ఉన్నాయనే అంశానికి ఈ అయిదుగురు యువతులు బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఏవియేషన్ లో ఉపాధి విప్లవాన్ని అందుబాటులో ఉంచే విధంగా ఉమెన్ ఇన్ ఏవియేషన్ కార్యక్రమాన్ని రూపొందించారు రామ్మోహన్ నాయుడు.. సరిగ్గా ఏడాది క్రితం శ్రీకాకుళం నగరంలోని ఉమెన్స్ కళాశాలలో ఏవియేషన్ అంశంపై వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించి.. అందులో మొదటి అయిదు స్థానాల్లో నిలచిన యువతులకు ఏవియేషన్ రంగంలోని పలు విభాగాల్లో శిక్షణను హైదరాబాద్ లో ఇప్పించారు. ఏవియేషన్ రంగంలోని టికెటింగ్, కస్టమ్స్, కార్గో, క్యాబిన్ క్రూ, ఇతర విభాగాల్లో పూర్తి స్థాయి శిక్షణను అందించారు. ఈ శిక్షణను అయ్యే ఖర్చును కూడా ఉమెన్ ఇన్ ఏవియేషన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తూ పూర్తి స్థాయిలో వారిని ఉద్యోగాలను సిద్ధం చేశారు. ఏవియేషన్ లోని పలు విభాగాల్లో పూర్తి స్థాయి తర్ఫీదు అనంతరం ఉద్యోగాలను సంపాదించిన ఆ అయిదుగురు యువతులు మంగళవారం నాడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో అయన స్వగృహంలో భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిక సమయం నుండి.. శిక్షణ, ఉద్యోగం పొందే వరకు ఎదురైన అనుభవాలను వారిని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ప్రతిభను చాటారంటూ మెచ్చుకుంటూనే.. భవిష్యత్ లో ఉమెన్ ఇన్ ఏవియేషన్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఉండాలని కోరారు. మహిళలు ఏవియేషన్ విభాగంలో అనేక ఉపాధి అవకశాలు సిద్దంగా ఉన్నాయని, ఆ దిశగా అందరు అవగాహన తెచ్చుకుని.. తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని రామ్మోహన్ నాయుడు కోరారు. ఉద్యోగాలు పొందిన అయిదుగురు యువతులు త్వరలోనే హైదరాబాద్ కేంద్రంగా తమ విధులను నిర్వర్తించనున్నారు.

# 33వ వార్డులో ఆలయ పాలక మండళ్ల ప్రమాణ స్వీకార మహోత్సవం







- **ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖ సిటీ జూన్ 3 (మనసులో మాట) :**

33వ వార్డు పరిధిలో బుధవారం నిర్వహించిన శ్రీ నీలమ్మ వేపచెట్టు అమ్మ వారి ఆలయ పాలక మండలి, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాల్లో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్‌లు, పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారిని అభినందించిన ఎమ్మెల్యే, ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో పాలక మండలి సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస ్ మాట్లాడుతూ ఆలయాలు ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువులు. ప్రభుత్వ సహకారంతో ఆలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు నా వంతు సహకారం అందిస్తాను. ఆలయాల పురోభివృద్ధి కోసం పాలక మండలి సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

# శారదా నది గట్టుల బలోపేతానికి చర్యలు

- **ముఖ్యమంత్రి చంద్రబాబు హామీపై రైతుల హర్షం**

**రాంబిల్లి జూన్ 4 మనసులో మాట**



యలమంచిలి నియోజకవర్గంలోని కీలక సమస్యలను పరిష్కరించేందుకు శాసన సభ్యులు సుందరపు విజయ్‌కుమార్ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాంబిల్లి మండలంలోని శారదా నది దిగువ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

గత రెండు సంవత్సరాలుగా శారదా నది గట్టులు దెబ్బతినడంతో పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. భారీ వర్షాల సమయంలో గట్టులు మరింత కోతకు గురై, సమీప గ్రామాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, శారదా నది గట్టుల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పనులను త్వరితగతిన ప్రారంభించేలా అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ముఖ్యమంత్రి స్పందనపై శారదా నది పరివాహక ప్రాంత రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వరద ముప్పు నివారణకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పప్పల నూకన ధర ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుండటంతో నియోజకవర్గ ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర ప్రభుత్వం శ్యాంపిస్టన్స్ కార్మికులకు న్యాయం చేయాలి

- **కార్మికులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్**
- **శ్యాంపిస్టన్స్ ప్లాంట్ -2 కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**
- **సిఐటియు డిమాండ్**

**ఎచ్చెర్ల జూన్ 3 (మనసులో మాట):**




రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని శ్యాంపిస్టన్స్ ప్లాంట్ 2 యాజమాన్యం అక్రమంగా తొలగించిన 7కార్మిక నాయకులును వెంటనే విధుల్లోకి తీసుకొని కార్మిక సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పి. తేజేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు సి.హెచ్. అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. రణస్థలం మండలం వరిసాం గ్రామం వద్ద గల శ్యాంపిస్టన్స్ ప్లాంట్ 2 పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పరిశ్రమ వద్ద శ్యాంక్రగ్ పిస్టన్స్ (రింగ్స్ ) వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కార్మిక కుటుంబ సభ్యులతో 48 గంటలు ధర్నా చేపట్టారు.

సిఐటియు జిల్లా కోశాధికారి అల్లు. సత్యన్నారాయణ, శ్యాంక్రగ్ పిస్టన్స్ &రింగ్స్ ప్లాంట్ 3 వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి యన్.వి.రమణ, నాగార్జున అగ్రికెమ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.సత్యన్నారాయణ, యన్. నాగేశ్వరరావు తో పాటు పులు సంఘాల నాయకులు హాజరై మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్యాంక్రగ్ పిస్టన్స్ (రింగ్స్ ) వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యమ్.అప్పలనర్సయ్య, గొర్లె కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

మనసులో మాట
KANCHARLA

# సాలూరు రైల్వే స్టేషన్ లో విశాఖ ట్రైన్ కు హాల్ట్ ఇవ్వాలని ఆందోళన






**బొబ్బిలి, జూన్ 3,(మనసులో మాట)**

బొబ్బిలి రైల్వే సమస్యలు పరిష్కరించాలని ధర్నాద్వారా స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

బొబ్బిలి నుండి సాలూరు వరకు రైలు మార్గంలో 15 వేల మందికి పైగా జనాభా 10 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా లేదు ఉన్న రవాణా సౌకర్యం బొబ్బిలి సాలూరు రైలు మార్గం ఒక్కటే చదువులు, వైద్యం ప్రజల అవసరాల నిమిత్తం ఎక్కువగా బొబ్బిలి వచ్చి విశాఖపట్నం ట్రైన్ కి వెళ్లే వాళ్లే కరోనా కారణంగా రైలు బస్సు రద్దు చేశారు. ఈరోజుకి పునరుద్ధరణ చేయలేదు. దీనివలన ఈ గ్రామాల ప్రజలు రవాణా సౌకర్యాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైల్వే అధికారులు సాలూరు నుండి విశాఖపట్నం కు ట్రైల్ రన్ జరిపి మెము ట్రైన్ వేస్తామని ప్రకటించారు. ఇంతవరకు వెయ్యలేదు. సాలూరు బొబ్బిలి మీదుగా విశాఖపట్నం మెమో ట్రైన్ వెంటనే నడపాలని డిమాండ్ చేస్తున్నాము బొబ్బిలి రైల్వే వ్యాగన్ లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ ఎత్తివేయడం వలన సుమారు 1000 మంది హమాలీలకు, ఉపాధి పోయింది. రైల్వే వేగన్ లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ పునరుద్ధరణ చేసి ఉపాధి కల్పించాలి బొబ్బిలి రైల్వే స్టేషన్ నుండి రోజు వేలాది మంది ప్రయాణం చేస్తున్నారు. ప్రజలకు మౌలిక సౌకర్యాలు స్టేషన్లో లేవు వేసిన కాలినడక వంతెన ఎవరూ ఎక్కే పరిస్థితిలో లేరు. లిఫ్ట్ సౌకర్యం ర్యాంప్ బ్రిడ్జి మౌలిక సౌకర్యాలు కల్పించాలి లోకల్ ట్రైన్స్ వేయాలి ఈ డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా పెరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో పి. శంకర్రావు సిపిఎం సిహెచ్. రమేష్ నాయుడు వైసిపి, వెంకటరమణ రొంపిల్లి టిడిపి, వేమిరెడ్డి లక్ష్మి నాయుడు రైతు సంక్షేమ సంఘం, పిల్ల లక్ష్మణరావు ఐఎఫ్టియు కె. సత్యం నాయుడు జెవివి, వి శేషగిరి పెన్షనర్స్ సంఘం ఎస్ గోపాల్ రైతు సంఘం గొల్లలపేట సిపిఎం పార్టీ నాయకులు లంక తిరుపతి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపిడిఓ

**ఎస్ రాయవరం, జూన్ 3,(మనసులో మాట):**



ధర్మవరం అగ్రహారం గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు ను ఎస్. రాయవరం ఎంపీడీవో మీనాకుమారి బుధవారం పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ధర్మవరం అగ్రహారం గ్రామంలో వివేకానంద కాలనీ , ఎస్ . రాయవరం వెళ్ళే ప్రధాన రహదారి పక్కన గల డ్రైనేజీ వ్యవస్థ ను పూర్తిగా పూడిక తీయించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్, గ్రామ కార్యదర్శి రాజు లను ఆదేశించారు. గ్రామ ప్రజలంతా చెత్తా చెందారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని పూరి శుభ్రం గా ఉంచుకోవాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికుల నిరంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీ పనులు చేసే విధంగా గ్రామ కార్యదర్శి నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, గణేష్, అప్పారావు,పి.సాయికుమార్,బి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలకొండ విద్యార్థులు ప్రతిభ

**పాలకొండ, మే3,మనసులో మాట:**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లొ 2025 2026 విద్యా సంవత్సరం లో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఏపీ పిజి సెట్ ఫలితాల్లో అత్యద్భుతమైన ప్రతిభని కనబరిచారు. అర్థశాస్త్ర విభాగము నందు 63 ,247 ,287 జంతు శాస్త్ర విభాగం నందు 155, 179, 388 రసాయన శాస్త్ర విభాగం నందు 356 వృక్షశాస్త్ర విభాగమందు 446 , 511, వాణిజ్య శాస్త్ర విభాగం నందు 397 స్టేట్ ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.జయమని మాట్లాడుతూ కళాశాల నందు నిరంతరము అసైన్మెంట్లు, సెమినార్లు, గ్రూప్ డిస్కషన్ వంటి విద్యార్థి కేంద్రీకృత విధానాల అవలంబించడం, ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇవ్వడం వలన విద్యార్థులు వివిధ సబ్జెక్టులతో మంచి ర్యాంకులు సాధించారని విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ (ఏఐడిఎసి) జాతీయ ఉపాధ్యక్షుడుగా దుక్క ఆదినారాయణ

**ఎచ్చెర్ల, జూన్ 3, (మనసులో మాట):**



విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బహుజన మేధావి, దళితుల సమస్యలపై విద్యార్థి దశ నుండి రాజ్యాంగ బద్దంగా పోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్త, సురాజ్య భారత్ కన్వీనర్ దుక్క ఆదినారాయణని ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడుగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ చి.నా.రాము నియమించినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో దళితుల సామాజిక, రాజకీయ అంశాలపై అధ్యయనం చేసి పోరాటం చేస్తున్న ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడుగా తనను నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, దళితుల సమస్యలను, సామాజిక స్థితిగతులను జాతీయ స్థాయికి తీసుకెళ్లాటానికి కృషి చేస్తానని దుక్క ఆదినారాయణ తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

# అన్ని భాషలకు తల్లివంటిది సంస్కృత భాష

**పాలకొండ, మే 3,మనసులో మాట :**



స్థానిక శాఖా గ్రంథాలయం లో 37 వ రోజు వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గ్రంథాలయాధికారి బబ్బురు గణేష్ అధ్యక్షతన సంస్కృత భాష అవగాహన తరగతులు విద్యార్థులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత రచయిత రంగస్థల నటులు బౌరోతు శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని అన్ని భాషలకు సంస్కృత భాష తల్లి వంటిదని ఉదాహరణలతో సహా పిల్లలకి తెలియజేశారు. సంస్కృత భాష శరీర భాష నామ భాష వ్యవహారిక భాషగా మనకు తెలియకుండానే పలుకుతున్నామని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. చిన్నచిన్న సంస్కృత గీతాలు పదాలు సంస్కృత సంఖ్యలు పిల్లల చేత చెప్పించి పిల్లల చేత సంస్కృత గీతాలాపన చేయించారు. విద్యార్థులందరూ ఉత్సాహంతో సంస్కృత భాషను అధ్యయనం చేశారు.గురువారం డ్రాయింగ్ పోటీ స్వచ్ఛభారత్ బొమ్మలను వేస్తారని గ్రంధాల య అధికారి తెలిపారు.

# ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వ్యాపారులు సహకరించాలిసి : ఐ రామకృష్ణ

**ఎస్. రాయవరం, జూన్ 3,(మనసులో మాట):**



మండలంలోని అడ్డరోడ్డు జంక్షన్లోని వ్యాపారులంతా తమదుకాణాలు ముందు ఉన్న అక్రమణలు ను తొలగించాలని నక్కపల్లి రూరల్ సి ఐ ఎల్ రామకృష్ణ సూచించారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో వ్యాపారులు తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సి ఐ రామకృష్ణ మాట్లాడుతూ వ్యాపారులంతా అక్రమణలు లేకుండా చూడటంతోపాటు రోడ్డుమీద వాహానాలు పార్కింగ్ చేయకుండాచూడలన్నారు. ట్రాఫిక్ సమస్యలులేకుండా వ్యాపారులు సహకరించాలని, నిబంధనలుఅతిక్రమిస్తే చర్యలుతప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్. రాయవరం ఎస్ ఐ రమేష్ తోపాటు అడ్డురోడ్డు జంక్షన్లోని షాపు యాజమానులు పాల్గొన్నారు.

# సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి శుభకరం






- **ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ**

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 3 :**

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్, జిల్లా యువజన కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా యువజనాధికారి ఎన్. ప్రేమ్ భరత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శారీరక దృఢత్వం (ఫిట్‌నెస్) పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకూ దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న ఇంధన ధరలు, భవిష్యత్తులో తలెత్తే ఇంధన కొరతను దృష్టిలో ఉంచుకుని సైకిల్ వినియోగాన్ని, నడకను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్‌లు, సెట్విన్ ప్రతినిధులు, యువత, క్రీడాకారులు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడండి

- **ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్**



**వీరఘట్టం, మే3,మనసులో మాట:**

వీరఘట్టం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వ సభ్య సమావేశం లో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పలు అంశాలపై మాట్లాడారు. గతం లో పనిచేసిన సర్పంచ్ లకు రావాల్సిన గౌరవ జీతభత్యాలు ఇప్పించాలని కోరారు.రైతులకు విత్తనాల పంపిణీ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. తోటపల్లి ప్రాజెక్టు పరిధిలో ఉన్న కాలువలను బాగు చేసి ఖరీఫ్ కు సకాలంలో సాగునీటి పంపిణీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు,జెడ్పిటీసి జంపు కన్నతల్లి ,వైస్ ఎంపిపి పద్రి విజయకుమారి, తహసీల్దార్ కామేశ్వరరావు ,ఎంపిడిఓ బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 15 వ ఆర్థిక సంఘం నిధులు తో మంచినీటి సదుపాయం



**ఎస్. రాయవరం, జూన్ 3,(మనసులో మాట):**

ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో రెండులక్షల రూపాయలు 15 వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి బోరుఏర్పాటుకు బుధవారం స్థానిక నేతలు భూమిపూజ నిర్వహించారు. స్థానిక రామాలయం సమీపంలో బోరుబావితోపాటు విద్యుత్ మోటారు, ట్యాంకు ఏర్పాటుకు రెండులక్షలు మంజూరుచేసారు. ఈపనులను అర్ డబ్ల్యూ ఎస్ ఎ ఇ శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో స్థానిక నేతలు కోడలోవరాజు,మాజీ సర్పంచ్ కొవిరి బంగారి, మైలపల్లి అప్పలరాజు, బోందు బన్ని తదితరులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి పనులను వేగవంతం చేయాలి





- **లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని అధికారులపై కఠిన చర్యలు**
- **జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, జూన్ 3 (మనసులో మాట) :**

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార జలహారతి' కార్యక్రమం కింద మంజూరైన పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జలధార ప్రాజెక్టుల పురోగతిపై డ్వామా, ఇరిగేషన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పనుల ప్రగతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా జలధార కార్యక్రమం కింద రూ. 24,851.78 లక్షల అంచనా వ్యయంతో మొత్తం 7,143 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు 5,765 పనులకు పరిపాలనా అనుమతులు లభించాయని తెలిపారు. మంజూరైన పనులలో 4,247 పనులు ఇప్పటికే ప్రారంభం కాగా, అందులో 3,428 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, 819 పనులు విజయవంతంగా పూర్తయ్యాయని వెల్లడించారు. అయితే, ఇంకా 1,518 పనులు ప్రారంభం కావాల్సి ఉందని, వీటిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. వీటితో పాటు జిల్లాలో మెటీరియల్ కాంపోనెంట్ కింద మరో 799 పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకావాలన్నారు. మండలాల వారీగా ప్రగతిని పరిశీలిస్తూ.. లావేరు, జలుమూరు మండలాలలో అత్యధిక పనులు జరుగుతున్నాయని, మిగిలిన మండలాలు కూడా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో వేగం పెంచాలని సూచించారు.

## ఎం.వి.ఆర్ సేవలను పొగిడిన ఉపాధి హామీ కార్మికులు...

- **నిస్వార్ధంగా తన సొంత నిధులతో ఆధ్యాత్మిక సేవలు పట్ల హర్షం...**




**అనకాపల్లి రూరల్, జూన్ 3 (మనసులో మాట):**

ప్రముఖ సంఘ సేవకులు బిజెపి నాయకులు ముత్యాలు వెంకటేశ్వరరావు ఎం.వి.ఆర్ అందిస్తున్న సేవలు పట్ల ఉపాధి హామీ కార్మికులుచేశారు. బుధవారంఅనకాపల్లి నియోజకవర్గం, అనకాపల్లి మండలం, ఉదేరు పంచాయతీలో పల్లె పల్లెకు ఉదయాన్నే ముత్యాల వెంకటేశ్వరరావు సేవా కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరిక కార్యక్రమం ఆద్యంతం కార్మికుల హర్షధ్వానాల మధ్య జరిగింది.ప్రజా సేవకులు,వ్యాపార వేత్త, బీజేపీ నాయకులు ముత్యాల వెంకటేశ్వర రావు (ఎం వి ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలు,ఉచిత తీర్థ యాత్రలు గురించి క్షుణ్ణంగా "ఉదేరు" పంచాయతీలో ఉపాధి హామీ పథక కార్మికులు సుమారు 200 మంది కి సేవలు గురించి అవగాహన కల్పించారు. అనకాపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ గైపూరి రాజు గారు వివరించడం జరిగింది. అనంతరం మహిళా కార్మికుల మాట్లాడుతూ మా జీవితంలో ఎప్పుడు కార్యక్రమాలు చూడలేదని, ఇప్పుడు చూస్తున్నామని వర్షం వ్యక్తం చేశారు. ఎం.వి.ఆర్ ఆధ్యాత్మిక సేవలను ఆదర్శంగా తీసుకొని సంస్కృతి సంప్రదాయాలు,

# శ్రీ కోట దుర్గమ్మ వారి దండకం ఆవిష్కరణ

**పాలకొండ, మే 3,మనసులో మాట :**



స్థానిక శ్రీ కోట దుర్గమ్మ దేవస్థానంలో బుధవారం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కృష్ణ వల్లభ దాస్ 1950లో రచించిన "కోట దుర్గ అమ్మవారి దండకం" ఆడియో రికార్డింగ్‌ను ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు తుమరాడ జగన్నాథ శాస్త్రి భక్తి శ్రద్ధలతో ఈ దండకాన్ని స్వరం అందించి రికార్డ్ చేయగా, శ్రీ కోట దుర్గమ్మ దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణ చేతుల మీదుగా అమ్మవారి సన్నిధిలో దీనిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ అమ్మవారి దండకాన్ని ఎంతో చక్కగా, భక్తిభావం ఉట్టిపడేలా రికార్డ్ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ నరసింహ శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆవిష్కరణ మహోత్సవంలో ఆలయ సిబ్బందితో పాటు పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి దండక విశేషాలను ఆలకించారు.

# నెలాఖరులోగా 'జలధార' పనులు పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, జూన్ 3 :**

జిల్లాలో చేపడుతున్న 'జలధార' పనులన్నింటినీ ఈ నెలాఖరు నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై ఆరా తీసారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార పనులన్నీ 100 రోజుల్లోగా పూర్తిచేయాల్సి ఉందని, ఇప్పటికే 60 రోజుల గడువు ముగిసిందని గుర్తుచేశారు. మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేలా పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఇంకా ప్రారంభం కాని పనులన్నింటినీ తక్షణమే ప్రారంభించాలని, మంజూరైన పనులన్నీ శత శాతం పూర్తి కావాలని తేల్చిచెప్పారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రతి పనిపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉంటూ పురోగతిని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అధికారులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని వెంటనే నివృత్తి చేసుకోవాలని, పనుల్లో నిర్లక్ష్యధోరణి పనికిరాదని హితవు పలికారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, డ్వామా, అటవీ శాఖ, భూగర్భ జల శాఖ అధికారులు, ఎంపీడీఓలు, ఎఫ్ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడి ప్రాణానికి రూ.15 లక్షలేనా ?

- ఆందోళనతో దిగొచ్చిన హైటెక్ యాజమాన్యం

**రాంబిల్లి జూన్ 3 మనసులో మాట**

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సెజ్ పరిధిలోని హైటెక్ డబ్బాల కంపెనీలో జరిగిన ప్రమాదంలో కార్మికుడు పిల్లి అప్పారావు మృతి చెందడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ప్రమాదం జరిగిన మరుసటి రోజే మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, సిఐటియు నాయకులు కంపెనీ ఎదుట ఆందోళనకు దిగడంతో యాజమాన్యం చర్చలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యత వహించాల్సిన యాజమాన్యం స్పందించకపోవడంతో కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కార్మికుల భద్రత విషయంలో కంపెనీ నిర్లక్ష్యం వహించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన ఉధృతం కావడంతో



చివరకు యాజమాన్యం దిగొచ్చి రూ.15 లక్షల పరిహారం, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.50 వేల సాయం, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు అంగీకరించింది.

ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జి.దేవుడు నాయుడు, ఆర్.రాము మాట్లాడుతూ "ఒక కార్మికుడి ప్రాణం పోయిన తర్వాత పరిహారం ప్రకటించడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడే యాజమాన్యాలపై ప్రభుత్వం, లేబర్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సెజ్ పరిధిలో పనిచేస్తున్న పరిశ్రమలన్నింటిలో భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వసంతవాడ దిన్‌బాబు, ఉప్పులూరి నాయుడు, శివ, సిఐటియు నాయకులు కె.సోము నాయుడు, సిహెచ్.రామకృష్ణ, సిహెచ్. శివాజీ, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతతో రుచిగా ఉండాలి: ఎంఈఓ

**కోటవురట్ల (మనసులో మాట)**

మధ్యాహ్నం భోజనం రుచిగా నాణ్యతతో ఉండాలని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. అలాగే శుభ్రత పాటించాలన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. నిర్వాహకులు అంకితభావంతో పనిచేయాలన్నారు. నిబంధనల ప్రకారం నిర్వాహకులు పనిచేయాలన్నారు. నిర్వాకులు తయారుచేసి తీసుకువచ్చిన వివిధ రకాల వంటలను ప్రదర్శించారు. వాటికి



బహుమతులు అందజేశారు. ఈనెల 12వ తేదీ నుంచి స్కూల్స్ పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మెను ప్రకారం భోజనం వండి పెట్టాలన్నారు.

# "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు" పోస్టరు అవిష్కరించిన వైస్సార్సీపీ నేతలు



**ఎస్. రాయవరం, జూన్ 3,(మనసులో మాట):**

ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డులోని వైఎస్సార్సీపి కార్యాలయంలో బుధవారం చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్, పుస్తకాన్ని వై ఎస్సార్సీపి నాయుకులు అవిష్కరించారు. ఈ నెల 12 వ తేదీవరుకు చంద్రబాబు ప్రభుత్వంకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపి అధిష్ఠానం ఆదేశాలుతో చేపట్టనున్న నిరసన కార్యక్రమం లోభాగంగా పాయకరావుపేట నియోజకవర్గ ఇన్ చార్జి కంబాలుజోగులు అధ్వర్యంలో పోస్టరు అవిష్కరించారు. ఈ సందర్భంగా రెండళ్ళకూటమి పాలన అంతా వెన్నపోటులుతోసాగిందని, హామిలుఅమలుకాలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి సురకాసుల గోవిందు,పాయకరావుపేట టౌన్ ప్రెసిడెంట్ బాబి, ఎంపీపీ తాతారావు , జడ్పీటీసీ ,వైస్ ఎంపీపీలు ఈశ్వర్ రావు , అప్పన్న, మాజీ సర్పంచ కర్రిసత్యనారాయణ, శీరం నర్సింహా మూర్తి, యలమంచిలి తాతబాబు పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్ రాయవరం, కోటవుట్ల మండల వైఎస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ప్రచారం, ఓటర్ లిస్టు సవరణలపై సమీక్ష



**పాలకొండ, మే3,మనసులో మాట:**

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల భూదేవి ఆదేశాల మేరకు బుధవారం నక్కలపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు గండి రామినాయుడు, టౌన్ పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సింహాద్రి, సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇన్‌చార్జి పల్లా కొండబాబు ఆధ్వర్యంలో ఈ సమావేశం మండలం టౌన్ నాయకులు కార్యకర్తలు మధ్య జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై చర్చించారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులు సూచించారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు మజ్జి జయశంకర్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ ప్రతినిధి ఆకుల కుమార్, దుమ్ముద దుర్గారావు, నియోజకవర్గ యువత అధ్యక్షుడు వినోద్, సివ్వాల రాంబాబు, ఎస్. దుర్గారావు, తైలాపు సూర్యారావు, బుజ్జి, ఆనాపు హరి మండల, టౌన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్బలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఆయుర్వేద వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రజలకు ఆయుష్ వైద్య సేవలు.



**కురుపాం, జూన్ 3:(మనసులో మాట )**

ఆయుర్వేదంతో మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని, వైద్య శిబిరాలతో గ్రామీణ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి వెల్లడించారు. ఈ మేరకు బి.వి.పురం లో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలువురికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా వాత వ్యాధులు, దగ్గు, పడిశము, ఆస్తమా, జీర్ణకోశ సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలకు పరీక్షించి ఆయుర్వేద మందులు అందజేశారు. అలాగే మందులు వినియోగించే విధానాన్ని వివరించారు. వేసవి తాపం నుండి ఉపశమనానికి సంబంధించి ఆయుర్వేద మందులు చందనాసవ, సారీ బాధ్యాసవ, అవిపత్తికర చూర్ణం అందజేశారు. అనంతరం డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గ్రామాల్లో ఆయుర్వేద వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుర్వేద వైద్యం, ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ప్రబలే ఆరోగ్య సమస్యలు, ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ స్టాఫ్ పద్మ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరణానంతరం మరో ఇద్దరికి వెలుగు..

- రావివలసలో వృద్ధురాలి నేత్రదానం

**చీపురుపల్లి, జూన్ 4:(మనసులో మాట )**



జీవితాంతం కుటుంబ సభ్యుల మధ్య ప్రేమాభిమానాలు పంచిన ఓ వృద్ధురాలు, మరణానంతరం కూడా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపే మహోన్నత సేవ చేసి ఆదర్శంగా నిలిచారు. చీపురుపల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన పనస రాములమ్మ (71) వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు.
రాములమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఆమె మనవళ్లు ఇదదాసు శ్రీను, పనస రవి.. కుమారుడు పనస ఆనందరావు, గ్రామ పెద్దల సహకారంతో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గోవిందరాజులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఆయన, విజయనగరం రెడ్ క్రాస్ టెక్నీషియన్ రమణ సహకారంతో నేత్రాలను సేకరించే ఏర్పాట్లు చేశారు.
సేకరించిన నేత్రాలను విశాఖపట్నం లోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు వెలుగు ప్రసాదించే అవకాశం లభించనుంది.
ఈ సందర్భంగా రావివలస, పైలిపేట గ్రామ పెద్దలు రాములమ్మ కుటుంబ సభ్యులను అభినందిస్తూ, నేత్రదానం వంటి మహోన్నత కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని ఆకాంక్షించారు. అనంతరం విజయనగరం రెడ్ క్రాస్ తరపున నేత్రదాన ధ్రువపత్రాన్ని ఇదదాసు శ్రీను, పనస రవికి అందజేశారు.
ఈ కార్యక్రమంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గోవిందరాజులు, గుడివాడ నారాయణమూర్తి నాయుడు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, రావివలస మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రెండేళ్ల పాలనపై నిరసనగళం

- పోస్టర్‌ను ఆవిష్కరించిన యువ నాయకులు డా.బొత్స అనూష, డా.బొత్స సందీప్.



**చీపురుపల్లి, జూన్ 3:( మనసులో మాట)**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా బుధవారం గరివిడి క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ యువ నాయకురాలు డా.బొత్స అనూష,యువ నాయకులు డా.బొత్స సందీప్ నిర్వహించారు.

**పత్రిక సమావేశములో డా. బొత్స అనూష మాట్లాడుతూ....**

చంద్రబాబు మూడు పార్టీలతో అధికారంలోనికి వచ్చి రెండు సంవత్సరం అవుతుంది ఈ రెండు సంవత్సరాల్లో ప్రతి క్షణం ప్రజలను చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు,వీరి ఆదికారంలో రాష్ట్ర ప్రజలు ఎన్నో సమస్యలు ఎదురుకుంటున్నారు , వీరి పరిపాలనలో ప్రజలను, నిరుద్యోగలను విద్యార్థులను రోడ్డు ఎక్కే పరిస్థితికి తీసుకోచ్చరన్నారు,అలాగే మెగా డీఎస్సి విషయంలో అక్రమాలు జరిగాయి, అంతే కాకుండా ఎన్నికల్లో ఈ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు, అధికారం లోనికి వచ్చాక ఈ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు లబ్ధి పొందినవారు తక్కువ పొందనివారు ఎక్కువైయ్యారు, అంతే కాకుండా ఉచిత బస్సు పథకం పెట్టారు, ఈ పథకం పెట్టి సంవత్సరం అవ్వలేదు అప్పుడే బస్సు లు నడపలేక కొన్ని బస్సులను నిలిపివేసారన్నారు,అలాగే ఈ రాష్ట్రం లో వున్నా రైతులకు వారి పండించే పంట వర్షలు వాళ్ళ లేక ఇంతర ఇతర ప్రమాదం ద్వారా పంట నష్టపోతే వారిని ఆదుకునే నాధుడే కరువైయ్యారు అని ఆవేదన వ్యక్తం చేసారు.

# దుర్గాదేవిఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా బోనాలు ఊరేగింపు





**ఎస్. రాయవరం, జూన్ 3,(మనసులో మాట):**

ఎస్.రాయవరం మండలం ధర్మవరం గ్రామంలోని శ్రీదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని మహిళలుఅంతా కలశాలునెత్తిన పెట్టి ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గత వారంరోజులూగా నిర్వహిస్తున్న భజన సప్తాహం బుధవారం ఉదయం హారతితో ముగిసింది. ఈ సందర్భంగా భజనలో పాల్గొన్న కళాకారులును అచ్యుత్ హెల్పింగ్ హేండ్స్ తరుపున సత్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పెదల బుడులో స్వచ్ఛ పథం కార్యక్రమం

**అరకులోయ, జూన్ 3 (మనసులో మాట):**



అల్లూరి సీతారామరాజుజిల్లాఅరకులోయ మండలం పెదలబుడు గ్రామపంచాయతీలో స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు అరకులోయ మండల ప్రజా పరిషత్ అధికారి వీసం ప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఎయిర్ టెల్ టవర్ నుండి ఉన్నత పాఠశాల వరకు ప్రధాన రహదారిపై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రహదారులపై ఉన్న చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఇతర అనవసర పదార్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయడమైనదన్నారు. అలాగే గ్రామ ప్రజలకు పరిశుభ్రత స్వామి కథ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ మరియు స్పష్టమైన వాతావరణ పరిరక్షణపై అవగాహన కల్పించామన్నారు. అంతే కాకుండా అరకులోయ మండలంలో పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం లక్ష్యంగా మరెన్నో స్వచ్ఛ పథం కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఎంపీడీవో కె వి సత్యనారాయణ, స్వర్ణ గ్రామ సిబ్బంది, క్లాత్ మిత్రలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పరిశుద్ధ కార్మికులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని పరిసరాలకు పరిశుభ్రతకు తమ వంతు సహాయ సహకారాలు అందించారన్నారు.

# ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం' పనులను త్వరగా పూర్తి చేయాలి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వినతి

**శృంగవరపుకోట,జూన్ 03: (మనసులో మాట )**



రాష్ట్ర సచివాలయంలో పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి గారు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై మంత్రికి ఆమె వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా కొత్తవలసలో గతంలో నిలిచిపోయిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. 201419 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ కేంద్రానికి భూమి కేటాయించి, దాదాపు 15 శాతం వరకు పనులు పూర్తి చేశామని.. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసి, పనులను నిలిపివేసిందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్రీడలకు, యువత ప్రగతికి పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో.. ఈ క్రీడా వికాస కేంద్రం పనులను పునఃప్రారంభించి, వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని లలితకుమారి గారు విజ్ఞప్తి చేశారు. ఆధునిక వసతులతో కూడిన ఈ కేంద్రం పూర్తయితే స్థానిక యువత క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. దీనితో పాటు, నియోజకవర్గ ప్రజల ప్రజారవాణా, పర్యాటక సౌకర్యాల మెరుగుదలలో భాగంగా.. ఎస్.కోట నియోజకవర్గం నుండి ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అరకు తదితర ప్రాంతాలకు కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలని కోరారు. ఎమ్మెల్యే వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు, ఈ వ్యవహారాలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**పాలకొండ, మే 3,మనసులో మాట :**



ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం, ఈరెండేళ్లలో ప్రజలకు వెన్నుపోటు పొడవటంతప్ప, ప్రజలకు చేసిందేమీలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాసనమండలిసభ్యుడుపాలవలసవిక్రాంత్, మాజీ శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతిఅన్నారు.బుధవారం పట్టణంలోని ఎమ్మెల్సీ స్వగృహం వద్దజరిగిన కార్యక్రమంలో చంద్రబాబు"వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి నాయకులు అవినీతి అక్రమ ఇసుక దందాలు చేస్తూ ప్రజాపాలనను గాలికి వదిలేసారన్నారు. ఈనెల నాలుగో తేదీ నుంచి 12వ తేదీ వరకు వైయస్సార్సీపి ఆధ్వర్యంలో చేపట్టనున్న చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంటే మంచి పాలన అందిస్తానని అధికారంలోకి వచ్చి, ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వారు పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల నాలుగో తేదీ నుండి మండల నియోజకవర్గ కేంద్రాలలో పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన నష్టాలను ఈ కార్యక్రమంలో ద్వారా ప్రజలకు వివరించనన్నామన్నారు.

# ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కడం అలవర్చుకోవాలి

**అరకులోయ, జూన్ 3 (మనసులో మాట):**



మేరా యువర్ భారత డిప్యూటీ డైరెక్టర్ జి మహేశ్వరరావు సూచనల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం బొండం పంచాయితీ మజ్జివలస గ్రామంలో సైకిల్ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అరకులోయ డిగ్రీ కళాశాలఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల శారీరక మానసికంగా దృఢత్వం కలుగుతుందని నిత్యజీవితంలో సైకిల్ తొక్కడం కూడా ఒక భాగం కావాలని ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కే అలవాట్లను అలవర్చుకోవడం మంచిదన్నారు. అలాగే దేశ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని అందులో భాగంగా సైకిల్ దినోత్సవం నిర్వహించి ప్రజలకు తిరిగి సైకిల్ నల నడపడానికి అలవాటు చేసేందుకు ఈ కార్యక్రమాన్ని గిరిజన గ్రామాల్లో ఏర్పాటు చేస్తామన్నారు.

# భోజన కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి



- **సామూహిక వంటశాలలను రద్దు చేయాలి.**
- **భోజన పథకం యూనియన్ డిమాండ్.**

**సాలూరు జూన్3 (మనసులో మాట):-**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాఠశాల భోజన పథకంలో స్మార్ట్ కిచెన్ లో పేరుతో పథకాన్ని పెట్టాలని నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని, అందులో పని చేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని భోజన పథకం కార్మికుల సంఘం, సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మన్యం జిల్లా మక్కువ మండల కేంద్రంలో భోజన పథకం కార్మికుల శిక్షణ కార్యక్రమం సందర్భంగా భోజన విరామం సమయంలో భోజన కార్మికుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై నిరసన తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి భోజన పథకం కార్మికుల సంఘం మక్కువ మండల నాయకులు కృష్ణ, గౌరమ్మ, మరడ గౌరీ శంకర్రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు, మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తారు అనే ఆశతో కార్మిక వర్గం ఉన్నారని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా భోజన పథకం కార్మికులు ప్రధాన సమస్యలు ఏవి నేటికీ పరిష్కారం చేయలేదని తీవ్ర నిరాశలో ఉన్న కార్మిక వర్గానికి, మరింత నిరాశ మిగిల్చేలా స్మార్ట్ కిచెన్ల పేరుతో పథకాన్ని తప్పుదోవ పట్టించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని, వేడివేడిగా పిల్లలకు వండి వడ్డిస్తున్న అన్నాన్ని అలా జరగకుండా సంస్థలకు అప్పజెప్పి పాచి పెట్టే భోజనాన్ని పెట్టాలని చూస్తుందని, ప్రస్తుతం అమలవుతున్న జిల్లాల్లో ఇలానే ఉందని, విద్యార్థులు తినక బయట పడేస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు.

## మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు



**అచ్చుతాపురం జూన్ 3 మనసులో మాట.**

మధ్యాహ్నం భోజనం పథకం, కార్మికుల సమావేశం అచ్చుతాపురం లో జరిగింది ఈ సమావేశం కు సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, సిఐటియు మండల కన్వీనర్ కె. సోము నాయుడు హాజరై మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్లో రద్దు చేయాలని ,మధ్యాహ్నం భోజనం కార్మికులను కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మెను చార్జీలు ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని కార్మికుల వేతనాలు పెంచి, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని అన్నారు. కనీస వేతనాలు వర్తింపజేయాలని, స్కూల్లో పని భారం పెరుగుతున్నందున ఆసుపత్రికి వెళ్లడానికి కూడా సెలవు మంజూరు కావడం లేదని ,ఉద్యోగ భద్రత కల్పించాలని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ, సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సత్యవతి, కార్యదర్శిగా మాణిక్యం, మరో ఎనిమిది మంది సభ్యులు తో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో,సత్యవతి, రాము, వరలక్ష్మి, రమణమ్మ, అప్పల నరసమ్మ, లక్ష్మి, తదితర మధ్యాహ్నం భోజనం పథకం, కార్మికులు అందరూ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్తలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# జిల్లాలోని రైతులు అప్రమత్తంగా ఉండాలి

- సూపర్ ఎల్ నినో ప్రభావంపై ప్రత్యేక ప్రణాళికలు
- వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.భవాని శంకరరావు



**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , జూన్ 3 :**

వాతావరణంలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ప్రభావం చూపే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.భవాని శంకరరావు తెలిపారు. ఇటువంటి పరిస్థితిల్లో జిల్లా లోని రైతాంగమంతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక సూచనలు, ఆదేశాల మేరకు జిల్లాలో వాతావరణ మార్పులపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 150 ఏళ్ల తర్వాత 'సూపర్ ఎల్ నినో ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు. గతంలో 1876వ సం.లో సూపర్ ఎల్ నినో రావడం వల్ల దాదాపు రెండేళ్ల పాటు తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ఈ వాతావరణ మార్పుల కారణంగా సముద్ర ఉష్ణోగ్రతలు పెరిగి, సకాలంలో వర్షాలు పడక వర్షపాతం తగ్గుతుందని, ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే సుమారు 2 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని వివరించారు.

**పంటల రక్షణకు సంజీవని**

ఇలాంటి కరువు పరిస్థితులను తట్టుకుని, పంటలకు నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా సుమారు 1,07,000 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కిట్ల ద్వారా నవధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు.

**20 రకాల విత్తనాలతో కిట్**

ఈ కిట్‌లో పప్పుధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, నూనె గింజలు, తృణధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు,కూరగాయలకు సంబంధించిన 20 రకాల విత్తనాలు ఉంటాయన్నారు. ఎకరానికి 15 కేజీల చొప్పున ఈ విత్తనాలను వాడుకోవాలని, భూమిలో కొద్దిగా పదును ఉంటే నేరుగా విత్తుకోవచ్చని, వర్షాలు లేని పక్షంలో విత్తన గుళికల తయారీ పద్ధతి ద్వారా విత్తనాలు నశించిపోకుండా ముందస్తుగా చల్లుకోవచ్చని ఆయన సూచించారు.

# మాడుగులలో ఆర్టీసీ బస్సులు చాలక ప్రయాణికుల అవస్థలు



**మాడుగుల జూన్ 3 (మనసులో మాట)**

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల గ్రామదేవత జాతర ఈ నెల రెండున ఘనంగా నిర్వహించారు ఈ జాతరకు సంబంధించి వచ్చే భక్తుల రాకపోకలకు సంబంధించి జరిగిన సమావేశంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ఎదురుగా ఆర్టీసీ డిఎం జాతర సంబంధించి పది బస్సులను వేయడం జరుగుతుందని సమావేశంలో తెలిపినప్పటికీ అలా బస్సులను జాతరకు ఏర్పాటు చేయకపోవడంతో మాడుగుల అమ్మవారి జాతరకు వచ్చిన భక్తులు రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడుతున్నారు, బస్సులు తిరుగుతాయని మాట ఇచ్చి మర్చిపోయారు మాడుగుల ప్రజలు అంటే ఆర్టీసీ వారికి చిన్న చూపు ఇలా చేయడం వలన మా నాయకులకు చెడ్డపేరు చేస్తున్న డిపార్ట్మెంట్ కావున నాయకులు ఆర్టీసీపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు దీనిపై మాడుగుల ఎమ్మెల్యే బండారి తో పాటు ఉన్నతాధికారులు కూడా స్పందించాలని మాడుగుల ప్రజలు,ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిర్ణీత కాల వ్యవధిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : కమిషనర్





**విజయనగరం టౌన్, జూన్ 3 (మనసులో మాట) :**

నగరంలో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాలస్వామి అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలతో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఏఈలు అభివృద్ధి పనులను పూర్తిగా పర్యవేక్షించారు. బొగ్గుల దిబ్బ, ద్వారకా నగర్, తోటపాలెం, కె.ఎల్ పురం, ఇందిరానగర్, ప్రదీప్ నగర్ ప్రాంతాలలో సీసీ కాలువలు, డ్రైన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న పనులను ఇంజనీరింగ్ అధికారులు పనుల ప్రగతిని గమనించారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.

**పూడిక తొలగింపు**

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కమిషనర్ బాలస్వామి ఆదేశాలతో ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి వేశారు.

# రెండు సంవత్సరాలు మోసపూరిత హామీలతో కూటమి ప్రభుత్వం గడిపింది

- కరణం ధర్మశ్రీ



**ఎలమంచిలి టౌన్, జూన్4, మనసులో మాట,**

ఎన్నికల హామీలను.అమలు చేయకుండా ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారని ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. బుధవారం ఎలమంచిలి పార్టీ కార్యాలయంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు 1500 ప్రతినెలా వేస్తామని. 50 సంవత్సరాల వయసు దాటిన స్త్రీ పురుషులకు పెన్షన్ ఇస్తామని మోసం చేశారన్నారు. గృహిణులకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తామని మోసం చేశారన్నారు. ఫ్లీజ్ రియంబర్స్మెంట్ చేయలేదు అన్నారు. సంవత్సరానికి 25 వేలు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారు అన్నారు. చంద్రబాబు మోసపూరిత రాజకీయం. హత్యా రాజకీయం చేస్తారని ఆరోపించారు. మామ ఎన్టీ రామారావు వెన్నుపోటు పడడంతో పాటు నేడు ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచారన్నారు. జవాంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రెండు రాష్ట్రాలు సర్వయోగంగా కీర్తించారు. మాజీ మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమ పాలన జరిగిందన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ కార్యకర్తలకు కష్టం వాటిలితే పార్టీ వెంటనే నడుస్తుందని హామీ ఇచ్చారు.

# యూనిట్ 35 కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు పీలా తులసీరామ్

**అచ్యుతాపురం జూన్ 3 మనసులో మాట.**



అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యూనిట్ 35 సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పీల తులసీరామ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా పనిచేయాలని, ఈనెల 14 నుండి వచ్చే నెల 15 తేదీ వరకు జరుగు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ను విజయవంతం చేయాలని, యూనిట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ మరింతగా బలోపేతం చేయాలని తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ,యువ నాయకులు ప్రగడ తులసీరావు,ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, దుప్పుతూరు పిఎసిఎస్ చైర్మన్ దేశం శెట్టి వెంకటరమణ, దేశం శెట్టి అప్పలనాయుడు, కుంద్రపు వెంకు నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ, పంచదారల పైడికొండ, యూనిట్ ఇన్చార్జులు దేశం సెట్టి తాతయ్యలు, పంచదార్ల పైడిరాజు, ఆవరాజాం మాజీ సర్పంచ్ వియ్యపు నానాజీ, దేశం శెట్టి పైడియ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

# "గబ్బాడ "లో రూరల్ సర్కిల్ పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

- సరైన పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలు 2 కార్లు పోలీస్ స్టేషన్ కు తరలింపు
- అనుమానాస్పద వ్యక్తులను ఆరా తీసిన పోలీసులు






**నర్సీపట్నం రూరల్ , జూన్ 3, ( మనసులో మాట) :**

"ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా గంజాయి తదితర మత్తు పదార్థాల నిర్మూలనకు నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీసులు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టారు. తాజాగా ఉన్నతాధికారుల ఆదేశాలతో అనుమానాస్పద వ్యక్తులపై దృష్టి పెట్టాలని, పట్టణంలోని ప్రతి వీధిలోను కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించాలని నర్సీపట్నం డి ఎస్ పి శ్రీనివాసరావు పోలీసులకు దిశా నిర్దేశం చేసి ఆయన సారథ్యంలో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఆధ్వర్యంలో రూరల్ సర్కిల్ ఎస్సైలు , సిబ్బంది, ఈగల్ టీం, స్పెషల్ పార్టీ పోలీసులు, డ్రోన్ కెమెరాల సహాయంతో బుధవారం తెల్లవారుజామున రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గబ్బాడ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని 200 ఇళ్లను, 250 మంది వ్యక్తులను, తనిఖీ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, పాడుబడిన ఇళ్లు, బస్ షెల్టర్లు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. గంజాయి షీట్ హోల్డర్స్ గృహాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. 100 వాహనాల రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలను, 2 కార్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రామంలో గంజాయి వినియోగంపై డి.ఎస్.పి శ్రీనివాసరావు ప్రజలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, దుష్పరిణామాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు.

# ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బందితో వారాంతపు సమీక్ష

- ఎంపీడీవో వీసం ప్రసాద్

**అరకులోయ, జూన్ 3 (మనసులో మాట):**




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం( ఎంజిఎన్ఆర్ఇజిఎస్) సిబ్బందితో అరకులోయ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో వీసం ప్రసాద్ తెలిపారు. 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యంగా2వేల 9 వందల ఎకరాల్లో ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టేందుకు కొత్త లబ్ధిదారులను గుర్తించి మొబైల్ యాప్ ద్వారా బౌండరీ ప్లానింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉపాధి హామీ పథకంపీఆ ర్పీలను ఎంపీడీవో ఆదేశించారు. అదే విధంగా అన్ని గ్రామాలలో క్రియాశీల వేతనదారులకు( యాక్టీవ్ వేజ్ సీకర్స్) డిమాండ్ లొకేషన్ కల్పించి వారికి నిరంతర ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. అంతేకాకుండా పనులు లేని ప్రాంతాలలో కొత్త పనులను గుర్తించి వాటికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించి అంచనాలు( ఎస్టిమేట్స్) సిద్ధం చేయాలని సంబంధిత విఆర్పీలను సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# తక్షణమేయూరియా విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

**మునగపాక, జూన్ 3, మనసులో మాట**



తక్షణమే యూరియా విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక సచివాలయం ఎదుట రైతులతో ఆందోళన చేపట్టారు. యూరియా విడుదల చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ పండించిన పంటలకు యూరియా సకాలంలో అందక రైతులు లబోదిబోమంటుంటే ఒకపక్క ప్రభుత్వం యూరియా ఎక్కువగా వాడటం వలన వ్యాధుల బారిన పడతారని చెప్పడం రైతులను అపహస్యం చేయడమే అన్నారు. ఈ ప్రకటన చేసిన ప్రభుత్వం ప్రైవేటు షాపులకు యూరియా టన్నులు టన్నులు ఎలా విడుదల చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల గోడు పట్టించుకోని పూర్తిస్థాయిలో యూరియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొడ్డెడ జగన్నాధరావు, దొడ్డి సూకరాజు, వెలగ సూరప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత కుటుంబానికి అండగా హెల్పింగ్ హ్యాండ్స్..



- రూ.90 వేల ఆర్థిక సాయం
- మానవత్వం చాటిన ఇటకర్లపల్లి గ్రామ ఉద్యోగులు, యువత..
- కష్టకాలంలో కుటుంబానికి భరోసా

**చీపురుపల్లి, జూన్ 3 (మనసులో మాట ):**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని మరోసారి నిరూపించింది ఇటకర్లపల్లి గ్రామం. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువకుడి కుటుంబానికి గ్రామస్థులు, ఉద్యోగులు, యువత కలిసి చేయూతనందిస్తూ రూ.90,301 ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.
చీపురుపల్లి మండలం ఇటకర్లపల్లి గ్రామానికి చెందిన సన్నేన సత్యనారాయణ (26) తీవ్ర మూత్రపిండాల వ్యాధితో బాధపడుతుండగా, ఆయన తండ్రి సన్నేన పండోడు తన కిడ్నీని దానం చేసి విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించారు. అయితే చికిత్స ఖర్చులు కుటుంబంపై భారీ ఆర్థిక భారం మోపడంతో గ్రామస్తులు స్పందించారు. ఇటకర్లపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, యువత, గ్రామ పెద్దలు కలిసి ఏర్పాటు చేసిన "హెల్పింగ్ హ్యాండ్స్" గ్రూప్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.90,301 నగదు సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని సత్యనారాయణ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఉద్యోగులు, నిరుద్యోగ యువకులు, గ్రామ పెద్దలు, యువత మరియు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ అమలుపై కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం

**బొబ్బిలి, జూన్3,(మనసులో మాట)**



ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు బాడంగి ఏం. పి. డి. ఓ. కార్యాలయం సమావేశ మందిరం లో బుధవారం నాడు అందరు పంచాయితీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా, తే 03.06.2026ది బుధవారం నాడు జరిగిన మొదటి రోజు శిక్షణా కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో స్వచ్ఛ భారత్ మిషన్ చట్టాన్ని అమలు చేయడం, ప్రజలకు ఐ. హెచ్. హెచ్. ఎల్ వినియోగంపై అవగాహన కల్పించడం.. మరియు బహిరంగ మలవిసర్జనను 100% నిర్మూలించడం తదితర అంశములపై ఎంపీడీఓ & డై.ఎంపీడీఓ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగినది.. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రామారావు , మండల ఉపాధ్యక్షులు పాలవలస గౌరు , ఎంపీడీఓ (ఎఫ్. ఏ. సి.) శ్రీమతి డి. వి. ఎస్. లత , డై .ఎంపీడీఓ పి.దేవ్ కుమార్, డై ఎంపీడీఓ (జి. ఎస్. డబ్లు. ఎస్) ఎస్.బాలదొర మరియు అందరు పంచాయితీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు హాజరు కావడం జరిగినది

# మానవత్వం పరిమళించిన మంచి స్నేహితులు



- తమతో చదువుకున్న స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**మునగపాక, జూన్ 3, మనసులో మాట**

తమతో చదువుకున్న స్నేహితుడు ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి పదో తరగతి చదువుతున్న స్నేహితులంతా కలిసి అండగా నిలిచారు. మునగపాక మండలం ఆరబుపాలెం గ్రామానికి చెందిన ఆడారి కుర్మారావు కసింకోట మండలం బయ్యవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.భార్య అనారోగ్యంతో ఐదు సంవత్సరాల క్రితం మృతి చెందింది. తల్లి మరణంతో ఇద్దరి కుమారులను కంటికి రెప్పలా కాపాడుకునే తండ్రి కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఇద్దరు కుమారులు అనాధలు అయిపోయారు.1998_99 సంవత్సరంలో మునగపాక హైస్కూల్లో చదువుకున్న స్నేహితులంతా కలిసి తన స్నేహితుడి మరణంతో ఇద్దరు కుమారులు పేరిట 1,50,616 రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసి కూర్మారావు ఇద్దరు కుమారులకు అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మునగపాక జడ్పీహెచ్ హైస్కూల్లో 199899 పదవ తరగతి స్నేహితులంతా పాల్గొన్నారు.

# ఓడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలి :

## ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి



**గంట్యాడ, జూన్ 3 (మనసులో మాట):**

గంట్యాడ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను ఓడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ఆ దిశగా కృషి చేయాలని బుధవారం గంట్యాడలో ఎంపీడీవో ఆర్వీ రమణమూర్తి సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ ను మరింత సమర్థవంతంగా అమలు చేసే చర్యలో భాగంగా మండల పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు గంట్యాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి మాట్లాడుతూ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకుని వాటిని వినియోగించడం పై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుకు పక్కా ప్రణాళిక

- 600 ఎకరాలను ఉద్యాన పంటలవైపు మళ్లించాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 3 :**

ఖరీఫ్ సీజన్ కోసం పకడ్బందీగా ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి రైతును దృష్టిలో పెట్టుకొని రైతు సేవా కేంద్రం వారిగా, గ్రామ మండలస్థాయి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు విత్తనాలకు గాని, ఎరువులకు గాని ఎక్కడా ఎటువంటి ఇబ్బంది పడకుండా అన్ని రకాల మందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఖరీఫ్2026 వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక అమలు, ఉత్పాదకాల నిర్వహణ మరియు ఉద్యాన పంటల సాగు పెంపునకు అమలు చేస్తున్న మిషన్ హార్టీ విజన్ పురోగతిపై జిల్లా కలెక్టర్ తమ కార్యాలయ నుంచి దృశ్య శ్రవణ విధానంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస పాణి, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వీటి రామారావు, ఉద్యానవన శాఖ ఉప సంచాలకులు చిట్టిబాబు, సూక్ష్మ నీటి పారుదల పథక సంచాలకులు లక్ష్మీనారాయణ, మార్కెఫెడ్ జిల్లా నిర్వాహకులు ఎన్. వెంకటేష్, తదితర అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని వ్యవసాయ సహాయ సంచాలకులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు మరియు రైతు సేవా కేంద్రాల సహాయకులు దృశ్య శ్రవణ సమావేశం ద్వారా ఈ సమావేశంలో పాల్గొని కలెక్టర్ నుంచి ఆదేశాలను స్వీకరించారు

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ

- ఈనెల 4 నుండి చేపట్టే వైఎస్ఆర్సిపి కార్యక్రమాలను వెల్లడించిన మాజీ ఎమ్మెల్యే




**నర్సీపట్నం రూరల్, జూన్ 3, ( మనసులో మాట) :**

వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు నర్సీపట్నంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 4 నుండి వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను వెల్లడించారు. ఈనెల 4న నియోజకవర్గ స్థాయిలో నిరసన కార్యక్రమం, 8న జిల్లా నాయకుల ఆధ్వర్యంలో సమావేశం, 12న రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలనలో ప్రజలకు కొత్తగా సంక్షేమ పథకాలు అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, రుత్తల ఎర్రాపాత్రుడు, కోనేటి రామకృష్ణ, యాకా శివ, బోడపాటి సుబ్బలక్ష్మి, వి జగదీశ్వరి, లోచల సుజాత, చింతకాయల వరుణ్, తమరాన శ్రీను, బేతిరెడ్డి విజయ్, సేనాపతి వెంకటరత్నం, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులు రక్షణ పై అవగాహనా సదస్సు

**ఎస్. రాయవరం, జూన్ 3,(మనసులో మాట):**



ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం లోని సాయిమెరైన్ కంపెనీలో పనిచేస్తున్న మహిళాశకార్మికులుకు బుధవారం ఎస్. రాయవరం పోలీసు అధ్వర్యంలో మహిళాభద్రత పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి రూరల్ సి ఐ ఎల్ రామకృష్ణ మాట్లాడుతూ మహిళరక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలుచేసిందన్నారు. మహిళలుపై జరిగే నేరాలు, మహిళల భద్రత, పోక్సోచట్టం పై కార్మికులుకు వివరించారు.వ్యక్తి గత రక్షణ, రవాణాభద్రత,ప్రయాణం, మార్గనిర్దేశం, డిజిటల్ గోప్యత పై అవగాహన కల్పించారు. ఈ సమావేశం లో ఎస్ ఐ ఎస్. రమేష్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# హుకుంపేటలో స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్న

## జిల్లా కలెక్టర్ నిషాంతి



**హుకుంపేట మే 03 మనసులో మాట**

హుకుంపేట మండలం కొంతిలి గ్రామ ప్రాంతంలో రోడ్డులో స్వచ్ఛపథం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్, ఇతర మండల స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛ పదం కార్యక్రమంలో బుధవారం ఉదయం పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ పథం' అనేది ప్రతి బుధవారం తప్పనిసరిగా గ్రామం పంచాయతీ లలో నిర్వహించే ఒక నిరంతర పారిశుధ్య ఉద్యమం అని పంచాయతీల్లో రోడ్ల పక్కన చెత్త కుప్పలను తొలగించడం, గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన ఘనవ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో రోడ్ల ప్రక్కన చెత్త కుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించడం, సేకరించిన వ్యర్థాలను గ్రామాల్లోని వ్యర్థ నిర్వహణ కేంద్రాలకు తరలించి అక్కడ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి, తడి చెత్తతో ఎరువుల తయారీ, పొడి చెత్తతో రీసైక్లింగ్ ప్రక్రియను చేపట్టడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, చెత్త ద్వారా సంపదను సృష్టించే దిశగా అడుగులు వేయాలని, కంపోస్ట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. అందునుండి వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకు ఖర్చు చేసుకోవచ్చని, తడి చెత్త ద్వారా తయారు చేసే వర్మ కంపోస్టు ను ఎరువుగా మార్చుకొని వినియోగించుకుంటే, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని కొంతమందికి ఉపాధి కల్పించవచ్చని, వర్మి కంపోస్టులో పనిచేసే వారికి లబ్ది చేకూరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్ కుమార్, మండల్ పంచాయతీ అధికారులు,సచివాలయం సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కవచం శక్తి యాప్ : గంట్యాడ ఎస్ఐ సాయి కృష్ణ

**గంట్యాడ, జూన్ 3 ( మనసులో మాట):**





ఆపద సమయాలలో మహిళలకు శక్తి యాప్ రక్షణ కవచంలా పనిచేస్తుందని, బుధవారం గంట్యాడ మండలంలోని నీలావతి, సిరిపురం గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద మహిళలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ సాయి కృష్ణ అన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సాయి కృష్ణ మాట్లాడుతూ, మహిళలపై జరిగే నేరాలు గురించి వివరించి వాటిని మౌనంగా భరించకూడదని చెప్పారు. పిల్లలు గంజాయి, మద్యపానం వంటి వ్యసనాలకు లోను కాకుండా చూసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, మహిళల భద్రత, రహదారి భద్రత సూత్రాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ కలిగి ఉన్న మహిళలందరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళల వద్ద ఉన్న సెల్ ఫోన్లలో శక్తి యాప్ దగ్గరుండి డౌన్లోడ్ చేయించి, దానిని వినియోగించే విధానం పై ఎస్ ఐ సాయి కృష్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ లలిత, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# జనాభా తగ్గడంపై మరొకసారి లోతుగా విచారించాలి

- **తాసిల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో మహేష్**

**రావికమతం జూన్ 3 ( మనసులో మాట) :**



15 ఏళ్ల కిందట జనాభా కన్నా ప్రస్తుత జనాభా తక్కువకు గల కారణాలు పై మరింత లోతుగా సిబ్బంది విచారించాలని రావికమతం తాసిల్దార్ అంబేద్కర్ ఎంపీడీవో మహేష్ సూచించారు. ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం జన గణన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మే 31 వరకు మండలంలో నిర్వహించిన గృహ గణనలో రావికమతం మండల జనాభా 68245 మంది ఉన్నట్లు నమోదు అయిందన్నారు. 2011లో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణలో 70761 గా నమోదు అయ్యారని తెలిపారు. 15 ఏళ్ల తర్వాత నిర్వహించిన జనాభా సేకరణ లో 2500 మంది తగ్గుదలపై మరొకసారి సర్వే సిబ్బంది ఇంటింటికి వెళ్లి విచారించాలని తెలిపారు. ఈనెల 5 వరకు దీనికి సమయం ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ నిధులు జనాభా ఆధారంగానే మంజూరు అవుతాయన్నారు. ఈ కారణంగా ఖచ్చితమైన జనాభా కు మరొకసారి సర్వే చేయాలని చెప్పారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి టి అప్పలనాయుడు మండల పరిషత్ ఏవో సీతారామస్వామి పాల్గొన్నారు.

# ఎల్లవేళలా ప్రజల పక్షానే వైసీపీ



- **వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలగట్ల శ్రావణి**

**విజయనగరం టౌన్, జూన్ 3 (మనసులో మాట) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ మాజీ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. బుధవారం నాడు మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నివాసంలో విజయనగరం శాసనసభ నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే పోస్టర్ను పాత్రికేయుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడిన ఏకైక పార్టీ ఈ రాష్ట్రంలో కానీ, దేశవ్యాప్తంగా ఎక్కడైనా ఉంది అంటే అది కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనటంలో అతిశయోక్తి లేదని అన్నారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని, చెరగని ముద్రను ఆయన సొంతం చేసుకున్నారని ఆమె కొనియాడారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు ఆశపు వేణు, వైసిపి మండల అధ్యక్షులు కెల్లా త్రినాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, ప్రవేశపెట్టిన సూపర్ సెక్స్ మేనిఫెస్టో ను గాలికి వదిలేసారని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ప్రతీ ఇంటికి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని చెప్పి బాండు పేపర్లను పంచారని, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలిస్తే బాండ్ పేపర్ లో ఉన్నటువంటి పథకాలు అన్నింటిని ప్రజలకు అందిస్తానని మాయమాటలు చెప్పి గెలిచిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్ని పథకాలు అమలు చేసిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నగర ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి రాజేష్, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, నియోజకవర్గ యువజన మరియు విద్యార్థి విభాగాల ఇన్చార్జ్ ఈశ్వర్ కౌశిక్, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పిన్నింటి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# 9లోగా అటవీ భూముల్ని గుర్తించాలి : జేసీ

**విజయనగరం, జూన్ 3 (మనసులో మాట) :**




జిల్లాలోనున్న అటవీ భూములను గుర్తించి నివేదికలు ఇవ్వాలని ఆర్.డి.ఓ లకు జే.సి సేదు మాధవన్ ఆదేశించారు. ఈ నెల 9 లోపల సి.సి.ఎల్.ఏ కు నివేదిక పంపవలసి ఉందని అన్నారు. బుధవారం జేసి ఆర్.డి.ఓ లతో వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ భూములు, కొండ పోరంబోకు, ఉద్యాన వనాలు, అడవిలా కనపడే ప్రాంతాలు, నదీపరివాహక ప్రాంతాల్లోనున్న అటవీ భూముల్ని గుర్తించాలని, వెంటనే తహశీల్దార్లు ఈ నివేదికలను పంపాలని సూచించారు. పర్యావరణం పై సుప్రీం కోర్టు డైరెక్షన్ ఇచ్చినందున అటవీ భూముల వివరాలను ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. ఈ సమావేశంలో జేసి తో పాటు జిల్లా అటవీఅధికారి సోమసుందర్, వెబెక్స్ ద్వారా ఆర్.డి.ఓ లు సుధాసాగర్, సుధారాణి, రాంమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెన్నుపోటు దినం కార్యక్రమం వైఎస్ఆర్సీపి పిలుపు



**గాజువాక (మనసులోమాట )జూన్ 3**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గాజువాక నియోజవర్గం ఇన్చార్జ్ తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ ఉదయం 8:30 గంటలకు పెద్దగంట్యాడ జంక్షన్ లో "వెన్నుపోటు దినం" కార్యక్రమం జరుగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొననున్న వార్డులు 64,65,66,74,75,76* వార్డులలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డిపాల్గొననున్నారు అలాగే జంక్షన్ లో 67,68,69,70,72,73 వార్డులలో వెన్నుపోటుదినం కార్యక్రమం జరుగానని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మాజీ మంత్రివర్యులు బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు అలాగే కుర్మాన్నపాలెం జంక్షన్ లో 71,85,86,87,78,89 వార్డులలో వెన్నుపోటు దినం కార్యక్రమం జరుగనున్నట్లుతెలిపారు.ముఖ్య అతిథిగా గాజువాక మాజీ శాసనసభ్యులు,పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటరాని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# ఢీ షో డాన్సర్ పండు కు యాక్సిడెంట్ వైద్య సహాయానికి ఎమ్మెల్యే భరోసా

**గాజువాక (మనసులోమాట )జూన్ 3**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఢీ షో డాన్సర్ పండు మాస్టర్ కి అండగా నిల్చిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ఆ నందపురం సమీపంలో ఆగి ఉన్న కారుని ఢీకున్న సంఘటనలో రెండు కాళ్ళకి తీవ్రగాయాలు అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డాన్స్ మాస్టర్ పండు పరిస్థితిని ఎమ్మెల్యే పల్లాకి వివరించిన డైరెక్టర్ వెంకట్వై ద్య చికిత్స ఖర్చు ఎంత అయిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి చూసుకుంటాను అని భరోసా ఇచ్చిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్వై ద్య సిబ్బందితో పండు ఆరోగ్యం విషయంపై ఆరా తీసిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

# బాడంగి ఎమ్డీవోగా నియమితులైన డి వి ఎస్ లత

**బొబ్బిలి, జూన్ 3 (మనసులో మాట) :**

బాడంగి ఎంపీడీఓ గా పనిచేసిన ఎస్. రామకృష్ణ రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు అడిషనల్ పర్సనల్ సెక్రటరీ గా బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్థానంలో ఏఓ డి. వి. ఎస్. లత బాడంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ( ఎఫ్. ఏ. సి. ) గా బాధ్యతలు స్వీకరించారు.



# కారుణ్య నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్

**పార్వతీపురం మనసులో మాట , జూన్ 3 :**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామకాలు చేపట్టడం ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని జిల్లా కలెక్టర్ మరియు పార్వతీపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో మున్సిపల్ కమిషనర్ డి.పావనితో కలిసి ఆయన ఒక అర్హురాలైన అభ్యర్థిని పక్కి యమునకు లైబ్రరీ అసిస్టెంట్ గా కారుణ్య నియామక పత్రాన్ని అందజేశారు.

**పారదర్శకంగా నియామక ప్రక్రియ**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల మేరకు అత్యంత పారదర్శకంగా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. నియామక పత్రం అందుకున్న అభ్యర్థిని ప్రభుత్వ సేవలో చేరిన తర్వాత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో తన విధులను నిర్వహించాలని ఆయన సూచించారు.

# పెద్దపల్లిపాలెం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన బిజేపి రాష్ట్ర నేత కేఎన్ఆర్

**గాజువాక (మనసులోమాట )జూన్ 3**



గంగవరం మండలం 64వ వార్డులో పెద్దపల్లిపాలెం అంగన్వాడీ కేంద్రాన్ని బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ నియోజకవర్గం ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్). సందర్శించారు. మండల ఇంచార్జ్ గరికిన పైడిరాజు వార్డు అధ్యక్షురాలు మాధవి ఆధ్వర్యంలో మండల పర్యటన చేపట్టారు. అంగన్వాడీ టీచర్ దేవుడమ్మని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో 30 మంది పిల్లలకు ఇక్కడ ఉచిత చదువు మధ్యాహ్నం భోజనం, పుస్తకాలు, బ్యాగులు, గర్భినీ స్త్రీ లకు పాలు గుడ్లు వంటి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రం యొక్క ద్వారబంధం తలుపులు పుచ్చిపోయాయని టీచర్ దేవుడమ్మ కేఎన్ఆర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు రామకృష్ణ,దేవుడు,జగన్నాథం,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బైపురెడ్డిపాలెంలో పట్టణ పోలీసుల అవగాహన సదస్సు





**నర్సీపట్నంరూరల్, జూన్ 3, ( మనసులో మాట) :**

మహిళలపై దాడులు, మాదక ద్రవ్యాలు దుష్పరిణామాలు తదితర అంశాలపై మున్సిపాలిటీలోని క్రొత్త బైపురెడ్డిపాలెంలో మంగళవారం రాత్రి పట్టణ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఎస్సై జీ ఉమా మహేశ్వరరావు వివిధ అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందే విధానం వివరించారు. మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాల పని తీరు, వారి సహకారం గురించి వివరించారు. మహిళలపై అకృత్యాలు నివారణ - సమాజంలో భద్రత, చట్టపరమైన రక్షణ చర్యల ప్రాముఖ్యత వివరించారు. మాదక ద్రవ్యాల నిరోధక చర్యలు, విద్యార్థుల్లో మత్తు పదార్థాలపై అవగాహన పెంపు, దాని హానికర ప్రభావాలపై అవగాహన కల్పించారు. సహాయ కేంద్రాల సమాచారం, హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ సహాయ కేంద్రాల వివరాలు అందరికీ అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్సై ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించాలి

## – రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డా. పి. నాగ మానస





**పాడేరు రూరల్ జూన్ 03 మనసులో మాట**

జిల్లా కేంద్రం పాడేరులో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డా. పి. నాగ మానస ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం అమలు, పాఠశాల మానేసే విద్యార్థుల (డ్రాప్అవుట్స్) సమస్య, టీనేజ్ గర్భధారణల నిరోధం, సోషల్ మీడియా దుష్ప్రభావాల నుంచి పిల్లలను రక్షించడం వంటి అంశాలపై గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కోరారు. అలాగే వేసవి కాలంలో తల్లిదండ్రులు పిల్లల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చైతన్యం కల్పించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి సి.హెచ్. ఝాన్సీ బాయి సహా రెవెన్యూ, ఆరోగ్య, విద్య, గిరిజన సంక్షేమ, పంచాయతీరాజ్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక పాలనపై ప్రజాక్షేత్రంలోకి వైఎస్సార్సీపీ

- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన
- వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ
- విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు



**భీమిలి, జూన్ 3 (మనసులో మాట) :**

ప్రజావ్యతిరేక పాలనపై ప్రజాక్షేత్రంలోనే వైఎస్సార్సీపీ తేల్చుకునేందుకు సిద్ధమైందని, అందుకు తగ్గ కార్యాచరణ రూపొందించామని విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తెలిపారు. బుధవారం భీమిలి నియోజకవర్గం ఆనందపురం పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

# ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2026

- జులై 31 లోగా దరఖాస్తుల ఆహ్వానం

**విశాఖసిటీ జూన్3(మనసులో మాట)**

భారత ప్రభుత్వం ప్రతిభావంతులైన బాలలను గుర్తించి సత్కరించేందుకు ప్రతిష్ఠాత్మకంగా అందజేసే ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్2026 అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ,సాధికారత అధికారి కె.వి. రామలక్ష్మి తెలిపారు.

సామాజిక సేవ,సాంకేతిక పరిజ్ఞానం,విద్య, ధైర్యసాహసాలు, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు,కళలు,సంగీతం,నృత్యం,చిత్రలేఖనం,నూతన ఆవిష్కరణలు,నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు తదితర రంగాల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన భారతీయ సంతతికి చెందిన బాలలు ఈ అవార్డులకు అర్హులని ఆమె పేర్కొన్నారు.ఈ అవార్డుల కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తుంది. ఎంపికైన బాలలకు అవార్డులను భారత రాష్ట్రపతి జనవరి నెలలో న్యూఢిల్లీ నగరంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేస్తారు.

అర్హతలు భారతీయ సంతతికి చెందిన వారై ఉండాలి.భారతదేశంలో నివసిస్తూ ఉండాలి.31 జూలై 2026 నాటికి 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి. అర్హులైన బాలలు 31 జూలై 2026లోపు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు https://awards.gov.in వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం జిల్లా ఎన్ఐసీ పోర్టల్ https://visakhapatnam.ap.gov.in/ ను సందర్శించవచ్చని తెలిపారు. అదనపు సమాచారం కోసం జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.హరికృష్ణను 99491 36649 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# హుకుంపేట మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మండల గ్రీవెన్స్) నిర్వహణ



- ప్రజల వద్దకే పీజిఆర్ఎస్ 160 అర్జీలు
- జిల్లా కలెక్టర్ నిషాంతి. టి

**హుకుంపేట మే 03 మనసులో మాట :-**

ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో హుకుంపేట మండల కేంద్రంలో ప్రత్యేక 'ప్రజా పరిష్కార వేదిక' (మండల గ్రీవెన్స్) కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెకర్ నిషాంతి. టి ,జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ వారు స్వయంగా పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆలోచనలు, సీసీఎల్ఏ వారి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలోనూ, ప్రతి వారం ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఈ మండల గ్రీవెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వారం అనంతగిరిలో నిర్వహించగా, ఈ వారం హుకుంపేట మండలంలో దీనిని చేపట్టడం జరిగిందన్నారు.

మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల నుండి అత్యధికంగా ప్రజలు పాల్గొని వారి సమస్యలను అర్జీ రూపేనా తయారు చేసుకుని వచ్చి అర్జీలు కలెక్టర్ ఇచ్చి వారి సమస్యలను తెలిపారు. సుమారు 6 గంటల పాటు నిరంతరాయంగా సాగిన ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో హుకుంపేట మండలం నుండి రికార్డు స్థాయిలో 160 అర్జీలు వచ్చాయని . ప్రజలకు పాలనను మరింత దగ్గర చేయడం వల్లే ఇంత పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారని కలెక్టర్ తెలిపారు.

# ద్విచక్ర వాహన ప్రమాదం... ఇద్దరు మృతి... ఒకరి పరిస్థితి విషమం



**డుంబ్రిగుడ:, మే 03, మనసులో మాట:**

మండలంలోని ఆంధ్ర, ఒడిస్సా పిత మరిగూడ జంక్ష లో బైక్ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో పాలైన సంఘటన. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై సురేస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాగర పంచాయతీ కుసుమగుడ గ్రామంలో బుధవారం ఉదయం బందువులతో శుభకార్యం జరిపించేందుకు గ్రామ పెద్దల నడుమ కార్యక్రమం కొనసాగింది. కిల్లోగుడ మీదుగా పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రం చటువాకు బైకుపై ముగ్గురు యువకులు అల్పహారాన్ని తీసుకునేందుకు బయలు దేరారని అన్నారు. ఇదే గ్రామానికి చెందిన తోటి స్నేహితులు డిప్పలి తేజేశ్వర రావు, చెడ్డా శేషుప్రవీణ్, వంతాల అరవింద్ ద్విచక్ర వాహనంలో బయలు దేరారని ,చటువాలో అల్పహారం ముగించుకొని బైకులో తిరుగు స్వగ్రామానికి చేరుకునే క్రమంలో పిత్తమరిగుడ కూడలిలోని ప్రయాణికుల విశ్రాంతి భవనంలో బైక్ అదుపుతప్పి వేగంగా ఢీకొన్నారన్నారు.

మనసులో మాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా బర్రలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు



- **జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**

**శ్రీకాకుళం, జూన్ 3 (మనసులో మాట) :**

జిల్లాలో ఎరువుల విక్రయాల్లో ఎలాంటి అక్రమాలు జరిగినా సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్ ప్రతినిధులు, తయారీ కంపెనీల ప్రతినిధులు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా, ఇతర ద్వితీయ శ్రేణి ఉత్పత్తులను అంటగట్టినా లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని తేల్చి చెప్పారు. హోల్‌సేల్ వ్యాపారులు స్టాక్‌ను కచ్చితంగా ఎమ్మార్పీ ధరలకే 'ఫ్రైట్ ఆన్ లారీ' పద్ధతిలో విక్రయించాలని, నిల్వలు, లావాదేవీల రికార్డులను పక్కాగా నిర్వహించాలని జెసి ఆదేశించారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్‌లో ఆందోళన





- **రోడ్లు, సీఎం జన్మన్ ఇళ్లు, కొండపోడు పట్టాలు, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్.**
- **కలెక్టర్ కారుని అడ్డుకున్న ఆందోళనకారులు.**

**హుకుంపేట జూన్ 03 మనసులో మాట**

మండలంలోని తీగలవలస, గత్తుం తదితర పంచాయతీల ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు బుధవారం హుకుంపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆందోళన చేపట్టారు. సీఎం జన్మన్ పథకం కింద ఇళ్ల మంజూరు, పాత బకాయిల విడుదల, కొండపోడు పట్టాల పంపిణీ, పీవీటీజీలకు అంత్యోదయ కార్డుల మంజూరు వంటి డిమాండ్లతో ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.
ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. కార్యాలయ గేటు వద్ద ఆందోళనకు దిగిన వారిని పోలీసులు అడ్డుకోవడంతో, జిల్లా కలెక్టర్ అనుమతి అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆదివాసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. హైమావతి, గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు, సీపీఎం మండల కార్యదర్శి వి. లక్ష్మణరావు, నాయకుడు కిల్లో రామారావు మాట్లాడుతూ, ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యలతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పలుమార్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తీగలవలస, గత్తుం పంచాయతీల రహదారి సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసరా లేని అంధురాలుకి అరుదైన శస్త్రచికిత్స





- **తుని మమత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్.**

**పాయకరావుపేట జూన్ 3 మనసులో మాట.**

నర్సీపట్నం దనివిరెడ్డి వారి వీధిలో నివాసం ఉంటున్న మిడత రాము అనే మహిళకు గతంలో పచ్చ కామెర్లుతో చూపు మందగించిది. పూర్తిగా కళ్ళు కనిపించని ఈ అంధురాలు,
గత కొంత కాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుంది.ఈ నేపథ్యంలో నర్సీపట్నం లైఫ్ లైన్ హాస్పిటల్ డాక్టర్ వంశీకృష్ణ సదరు మహిళకు స్కానింగ్ నిర్వహించి కడుపులో భారీ సైజులో కణితి ఉన్నట్టు గుర్తించి తుని మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు పంపించారు. హాస్పిటల్ చీఫ్ డాక్టర్ రుత్తల పుష్పరమావాణి మానవత దృక్పథంతో ఆమె దీన పరిస్థితి చూసి ఉచితంగా పరీక్షలు చేయించి ఎన్ టి ఆర్ వైద్య ఆరోగ్య సేవ ఆరోగ్య శ్రీ ద్వారా సుమారు ఐదు కేజీల కణితిని ఆపరేషన్ చేసి తొలగించారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండి కోలుకుంటుందని మమత హాస్పిటల్ వైద్యులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- **ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**




**విశాఖసిటీ..జూన్3(మనసులో మాట)**

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, సహజ వనరుల సంరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచించారు. పరిశుభ్రమైన, హరిత వాతావరణం భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం2026 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపిసిబి), విశాఖపట్నం రూపొందించిన అవగాహన పోస్టర్‌ను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇతర ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం2026 సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో రూపొందించిన ఈ పోస్టర్‌లో "ఇన్స్పైర్డ్ బై నేచర్ - ఫర్ క్లైమేట్, ఫర్ ఔర్ ఫ్యూచర్" అనే ఈ ఏడాది థీమ్‌ను ప్రతిబింబిస్తూ పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కీలక అంశాలను పొందుపరిచారు. ప్లాస్టిక్ కాలుష్యం, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం, నేల కాలుష్యం, నిర్మాణ వ్యర్థాలు, నీటి కాలుష్యం వంటి సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, ఎక్కువ చెట్లు నాటడం, ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌ను నిరాకరించడం, చెత్తను వేర్వేరుగా సేకరించడం, నీటిని ఆదా చేయడం, పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించడం, నేల సంరక్షణ వంటి చర్యలను పోస్టర్‌లో వివరించారు.

# ప్రభుత్వం నిబంధన ప్రకారమే వాహనాలు నడపాలి

- **మునగపాక ఏఎస్ఐ నాగేశ్వరరావు**

**మునగపాక, జూన్ 3, మనసులో మాట**



ప్రభుత్వ నిబంధన ప్రకారమే వాహనదారులు వాహనాలను నడపాలని మునగపాక ఏఎస్ఐ నాగేశ్వరరావు సూచించారు. బుధవారం మునగపాక మెయిన్ రోడ్ లో వాహనాలను స్థానిక పోలీసుల తో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం సాగించాలని పలు వాహనదారులకు సూచించారు. పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించి వాహనాలను నడిపితే వారిపై అపరాధ రుసుము విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ వాహనాల తనిఖీల్లో మునగపాక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి పాలన విఫలం.. డీఎస్సీపై గవర్నర్‌కు ఫిర్యాదు

## : ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, మనసులోమాట, జూన్ 3:**



రాష్ట్రంలో మోసం, మాయ, దగాతో కూడిన ఒక దరిద్ర ప్రభుత్వం నడుస్తోందని, ఈ పాలన నుండి విముక్తి ప్రసాదించాలని ప్రజలంతా దేవుడిని ప్రార్థించే పరిస్థితి వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. లాసన్స్ బే కాలనీలో గల బొత్స క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డీఎస్సీ ప్రక్రియపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, ఇది పారదర్శకంగా జరిగిందని గుండెల మీద చేయి వేసుకుని ప్రకటించగలరా అని బొత్స సవాల్ విసిరారు. ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 4 (2025) ద్వారా 52 పేక ముక్కలతో ఆడే 'బ్రిడ్జి గేమ్'ను స్పోర్ట్స్ కోటా కిందకు తెచ్చి, దానికి ఉద్యోగ అర్హతగా మార్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి నిబంధనల వల్ల యువత అంతా ఉద్యోగాల కోసం గ్రౌండ్స్‌కు కాకుండా క్లబ్బులకు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ కోటా మెరిట్ లిస్ట్ నిబంధనల ప్రకారం కాకుండా, కొందరు అభ్యర్థులు కనీసం పరీక్ష రాయకుండానే ఎలా అర్హత సాధించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కోటాను 3 శాతానికి పెంచిన ప్రభుత్వం, దాని కోసం ఏ వర్గానికి చెందిన కోటాపై కోత విధించిందో ఎందుకు దాచిపెడుతుందో చెప్పాలన్నారు. డీఎస్సీ ప్రక్రియపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, జిల్లా స్థాయిలో అభ్యర్థుల జాబితాను బయట పెడితే అర్హత ఉన్న వాళ్లకు ఉద్యోగాలు వచ్చాయా లేక శుంఠలకు ఇచ్చారా అనేది తేలిపోతుందని వ్యాఖ్యానించారు. తాబేదారుల కోసం టీచర్ ఉద్యోగాలను అమ్ముకుంటున్న ఈ విధానంపై తాము వదిలిపెట్టేది లేదని, త్వరలోనే గవర్నర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు, అన్యాయం జరిగిన అభ్యర్థులతో కోర్టులో కేసులు వేయిస్తామని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను బొత్స తీవ్రంగా ఖండించారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా 10 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చానని, కాదని చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. అలాగే ఎలాంటి చిన్న ఆరోపణ కూడా లేకుండా రెండు లక్షల సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేసి చూపించామని, కమిట్‌మెంట్ అంటే అదని గుర్తు చేశారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బొత్స ఘాటుగా స్పందించారు. తాను రాజశేఖర్ రెడ్డికే భయపడలేదు అన్న పవన్ వ్యాఖ్యలు ముమ్మాటికీ తప్పేనని, అసలు పవన్ కళ్యాణ్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు.

# సైకాలజీ రంగాభివృద్ధికి కృషి చేస్తాం..

## నూతనంగా ఎంపికైన ఏపీపీఏ ఇండియా జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్

**విశాఖపట్నం, మనసులోమాట, జూన్ 3:**



సైకాలజీ రంగాభివృద్ధితో పాటు ప్రజలకు నాణ్యమైన మానసిక ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని అడ్వాన్స్డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీపీఏ ఇండియా) ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శిగా నియమితులైన దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ జయలక్ష్మితో కలిసి సంస్థ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సైకాలజీ రంగంలో సేవలు అందిస్తున్న ఏపీపీఏ ఇండియా ఉమ్మడి విశాఖజిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ వరలక్ష్మి ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ జయలక్ష్మి, కార్యదర్శిగా దుర్గాప్రసాద్, కోశాధికారిగా శ్రీజను ఎంపిక చేశారు. వైస్ ప్రెసిడెంట్లుగా వి.జి. ప్రసూనాంబ, రాజ్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా వాణిశర్మ, రమణ సిమ్మలను నియమించారు.

# కేశనకుర్తి సత్తిబాబును పరామర్శించిన వైసీపీ నేతలు

**పాయకరావుపేట జూన్ 3 మనసులో మాట.**



పాయకరావుపేట టౌన్ వైకాపా బి.సి సెల్ అధ్యక్షుడు కేశనకుర్తి సత్తిబాబుకు ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో చెయ్యి ఫ్రాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న వైకాపా మాజీ ఎమ్మెల్యే,వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు బుధవారం సత్తిబాబు ఇంటికెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ,జగతా శ్రీను,ఇసరపు తాతారావు,టౌన్ ప్రెసిడెంట్ ధనిశెట్టి మహేష్, ధనిశెట్టి బుజ్జి ,పిరాది రాజు,దనిశెట్టి తులసి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కేర్స్ లబ్ధిదారులకు అవగాహన



**విజయనగరం, జూన్ 3 (మనసులో మాట) :**

పిఎం కేర్స్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న పిల్లల భవిష్యత్తు భద్రత, విద్యా పురోగతి, ఆర్థిక స్థిరత్వమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారి (ప్రాజెక్ట్ డైరెక్టర్) కే.వి. బాలామణి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం లీడ్ బ్యాంక్ పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో లబ్ధిదారులైన పిల్లలకు, వారి గార్డియన్స్‌కు ఆర్థిక అక్షరాస్యతపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి. బాలామణి మాట్లాడుతూ పిల్లల ఖాతాల్లో ఉన్న నిధుల భద్రత గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదని, కలెక్టర్ పర్యవేక్షణలో ఇవి నిబంధనల ప్రకారమే భద్రంగా నిర్వహించబడుతున్నాయని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయస్సు వరకు నిర్దేశిత విధానంలో అందే ప్రయోజనాలు, జమ అయిన మొత్తం, వడ్డీ వివరాలు ఆయా సమయాల్లో లబ్ధిదారులకు అందుబాటులో ఉంటాయని, ఈ నిధులను ఎవరూ అనధికారికంగా ఉపసంహరించలేరని భరోసా ఇచ్చారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పిల్లల చదువు, ఆరోగ్యం, ప్రవర్తనను పర్యవేక్షిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. విజయనగరం పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ నిధులను ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కోసం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ.. బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పకూడదని, డబ్బుల పేరుతో వచ్చే నకిలీ ఫోన్ కాల్స్, మెసేజ్ లింకులను నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు. ఏ సందేహం వచ్చినా వెంటనే బ్యాంక్ లేదా జిల్లా అధికారులను సంప్రదించాలన్నారు. బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, భవిష్యత్తులో ఉన్నత విద్య లేదా స్వయం ఉపాధి అవసరాల కోసం బ్యాంకుల ద్వారా లభించే విద్యా రుణాల గురించి అవగాహన పెంచుకోవాలని, తీసుకున్న రుణాలను సకాలంలో క్రమం తప్పకుండా చెల్లిస్తేనే మంచి క్రెడిట్ హిస్టరీ ఏర్పడి భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక అవకాశాలు లభిస్తాయని వివరించారు. సరైన ప్రణాళికతో ఆర్థిక నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తులో లబ్ధిదారులైన పిల్లలందరూ ఉన్నత స్థాయికి చేరుకుంటారని జిల్లా బాలల పరిరక్షణాధికారి లక్ష్మీ తెలిపారు.

# గుర్తుతెలియని వ్యక్తి అనుమానస్పదంగా మృతి...

**విశాఖపట్నం, మనసులోమాట, జూన్ 3:**



గుర్తుతెలియని వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. కాన్వెంట్ జంక్షన్ నుండి షీలానగర్ ఫ్లై ఓవర్ మీదిగా వెళుతున్న రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని అంతిమయాత్ర డ్రైవర్ మంగళవారం గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్ట్ మార్టం నిమిత్తం కేజీ మార్చురీకి తరలించారు. వడదెబ్బ తగిలి, ఆకలితో మృతి చెంది ఉండవచ్చు అని పోలీసులు భావిస్తున్నారు. మృతుని బంధువులే ఎవరైనా ఉంటే 9885888154 ఫోన్ నెంబర్ కి తెలియజేయాల్సిందిగా పోలీసులు కోరుతున్నారు. హార్బర్ పోలీస్ స్టేషన్ హెచ్ సి కనకరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్రెలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఎస్ఐఆర్ ప్రక్రియలో వేగం పెంచాలి





- **పూసపాటిరేగ, నెల్లిమర్ల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**విజయనగరం/పూసపాటిరేగ/నెల్లిమర్ల, జూన్ 3 ( మనసులో మాట) :**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో పూసపాటిరేగ మండలం వెనుకబడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి బుధవారం పూసపాటిరేగ, నెల్లిమర్ల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కార్యాలయాల్లో జరుగుతున్న పనితీరును పరిశీలించిన కలెక్టర్, నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. సిబ్బంది పని విధానాన్ని పరిశీలిస్తూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా పని చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా సంబంధిత యాప్‌ను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, యాప్‌ను ఎలా సమర్థవంతంగా వినియోగించాలి, వివరాలను ఎలా నమోదు చేయాలి అనే అంశాలపై అధికారులకు, సిబ్బందికి వివరించారు. ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. నెల్లిమర్ల మండలంలో కూడా రివిజన్ ప్రక్రియ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, అధికారులు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని దిశ, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ తాసిల్దార్ ఎన్ వెంకటరమణ, నెల్లిమర్ల తాసిల్దార్ డి శ్రీకాంత్, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై వైఎస్సార్సీపీ పోరు బాట పేరుతో పోస్టర్, బుక్ లెట్ ఆవిష్కరణ



**బొబ్బిలి,జూన్ 3,(మనసులో మాట)**

బొబ్బిలి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో పోస్టర్, బుక్ లెట్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శంబంగి మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండేళ్లుగా చంద్రబాబు నాయకత్వంలో దుర్మార్గ, అరాచక, మాఫియా, వెన్నుపోటు పాలన కొనసాగుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికొదిలేసి, సూపర్ సిక్స్ పేరుతో మోసపూరిత ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా పోస్టర్లు, బుక్ లెట్లు డౌన్‌లోడ్ చేసుకుని ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని, తమ చుట్టూ ఉన్న వారితో చర్చించాలని పిలుపునిచ్చారు.

జూన్ 4వ తేదీన మండల కేంద్రాల్లో నిరసనలు, 8 మరియు 9 తేదీల్లో టౌన్ హాల్ సమావేశాలు, 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల బాధితులు, మేధావులు, ఆలోచనాపరులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

## అన్ని పార్టీల పోరాటంతోనే విశాఖ రైల్వే జోన్ : వాసుపల్లి



**విశాఖపట్నం, మనసులోమాట, జూన్ 3: విశాఖకు**

రైల్వే జోన్ ఏర్పాటుకు 15 ఏలుగా వామపక్ష పార్టీలు, వైసిపి, టీడీపీలు పోరాటం చేశాయని, సింహభాగంలో పోరాటాలు వైసిపి చేసిందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఆశీలు మెట్టలోని తను పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాసుపల్లి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు సమయంలో తమ పార్టీ అధికారంలో లేదన్నారు. ఎంపీ భరత్ కి వాల్తేర్ డివిజన్ అంటే ఏంటో తెలియదని, గతంలో రైల్వే స్టేషన్ ఎక్కడ ఉండేదో కూడా భరత్ కు తెలిసేది కాదని ఎద్దేవా చేశారు. రైల్వే జోన్ ఏర్పాటు కోసం కృషి చేసిన వారిలో లేని నేడు కూటమి నాయకులు భుజాలు ఎగరవేస్తున్నారన్నారు. అరుకు, కేకే లైన్ తీసేసిన రైల్వే జోన్ గుజురు లేని నిమ్మకాయ లాంటిదన్నారు. గూగుల్ కంపెనీ రావడం అభినందనీయమని, అయితే గూగుల్ కంపెనీ వలన పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు పై నారా లోకేష్ కు నాలెడ్జి లేదని, వైసిపి ప్రభుత్వం పాలనలో సింహ భాగం పోలవరం పనులు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖపట్నంలో ఏయిర్పోర్ట్ అవసరం అని, అదే విధంగా భోగాపురం ఎయిర్పోర్ట్ ఏర్పాటు వలన విజయనగరం జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఏపీపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా బాధ్యతల స్వీకారం

**పార్వతీపురం మనసులో మాట , జూన్ 3:**



ఏపీపీడీసీఎల్ ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పార్వతీపురం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పెద్దింటి త్రినాధరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై పార్వతీపురం సర్కిల్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం త్రినాధరావు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ సరఫరా, వినియోగదారుల సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిసింది. కాగా, ఇక్కడ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన కె. మల్లికార్జునరావు విశాఖపట్నంలో జనరల్ మేనేజర్ (క్వాలిటీ కంట్రోల్ అండ్ కమర్షియల్)గా బదిలీపై వెళ్లారు. జిల్లాలో విద్యుత్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా త్రినాధరావు తెలిపారు.

## ముఖ హాజరు ఇబ్బందులు.. పాత విధానమే కావాలంటున్న గ్రామస్తులు

**హుకుంపేట జూన్ 03 మనసుల మాట**



హుకుంపేట మండలంలోని గత్తుం పంచాయతీ జీలుగులపుట్టు గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల వద్ద ముఖ హాజరు (ఫేస్ అటెండెన్స్) నమోదు సక్రమంగా కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ అంతరాయాల కారణంగా హాజరు నమోదు కాకపోవడంతో చేసిన పనికి వేతనాలు అందడంపై కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

గ్రామంలోని పలువురు ఉపాధి కూలీలు మాట్లాడుతూ, రోజూ పనికి హాజరైనా ముఖ హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఈ విధానం అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

అందువల్ల ముఖ హాజరు విధానాన్ని తొలగించి, గతంలో అమలులో ఉన్న సాధారణ హాజరు పద్ధతిలోనే ఉపాధి హామీ పథకం పనులను నిర్వహించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు. కార్మికుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.